క్రిస్మస్ వేడుకలను ప్రేమతో జరుపుకోవాలి



నాగర్‌కర్నూల్ ప్రార్థనలకు ముస్తాబైన ఎంబి చర్చి

కలెక్టర్ సంతోష్

నాగర్‌క ర్నూల్, డిసెంబర్ 24 : జిల్లా లోని క్రైస్తవులందరూ శాంతి, ప్రేమతో క్రిస్మస్ వేడుకలు జరు పుకోవాలని కలెక్టర్ సంతోష్ కోరారు. క్రిస్మస్ పురస్కరించు కొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు ఆయన చూపిన మార్గం అనుసరించాలని సూచించారు.

ముస్తాబైన ఎంబీ చర్చ్

నాగర్‌క ర్నూల్ టౌన్, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలో ఎంబీ చర్చ్ బుధవారం జరు పుకోనున్న క్రిస్మస్ పండుగ సంద ర్భంగా అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా చర్చ్‌ను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. బు

చిన్నారుల సంబురాలు

కల్వకుర్తి, డిసెంబర్ 24 : పట్టణం లోని మిలినీయం పాఠశాలలో మంగళ వారం క్రిస్మస్ ఘనంగా నిర్వ హించారు. శాంతాక్లాస్ వేషా ధరణతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుధర్, డైరెక్టర్ కరు ణకర్ పాల్గొన్నారు.

కాగితాలతో క్రిస్మస్ ట్రీ

అచ్చం పేట రూరల్, డిసెం బర్ 24 : క్రిస్మస్ పండు గను పురస్కరిం చుకొని చిన్నా రులు ప్రతిభను చాటిచె ప్పారు. పట్టణంలోని ఇచ్‌డ యస్ పాఠ శాలకు చెందిన విఘ్నేష్ నాగేందర్ యాబ వ్‌తో కాగితాలను సేకరించి వాటిపై రంగులు దిద్ది క్రిస్మస్ ట్రీ ని ఏర్పాటు చేశారు. దానికి రంగురంగుల లైట్లను అమర్చారు

అచ్చంపేటలో కాగితాలతో క్రిస్మస్ ట్రీ

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 24 : పట్టణంలోని పలు చర్చిలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు చేశారు. హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి అత్యంత సుందరంగా అలంకరించారు. చర్చి ప్రాంగ ణంలో 60ఫీట్ల స్టార్‌ను అమర్చి చూపరులను కనువిందు చేశారు.

కల్వకుర్తిలో క్రిస్మస్ సంబురాల్లో విద్యార్థులు

ఈ-కోర్టు కేంద్రాలు ప్రారంభించిన న్యాయమూర్తులు

జిల్లా న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు.

కల్వకుర్తి, డిసెంబర్ 24 : కల్వకుర్తి ము న్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మంగళ వారం సాయంత్రం సేవా కేంద్రాన్ని జిల్లా న్యాయ మూర్తి రాజేశ్‌బాబు ప్రారంభించా రు. కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యాయ మూర్తి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశానుసా రం జ్యుడ షియల్ ఈ- కేంద్రాన్ని ప్రారం భిం చుట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మం గళవారం29 ఈ-సేవ జ్యుడి షి యల్ కేం ద్రాలు ప్రారంభమ య్యాయని న్యాయమూర్తి వివ రించారు. చివరగా పబ్లిక్ ప్రాసి క్యూటర్ భవనాన్ని జిల్లాన్యాయ మూర్తి ప్రారం భించారు. అంత కుముందు జిల్లా న్యాయమూర్తికి సీనియర్ సివిల్‌జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి కావ్య స్వాగతం పలికారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, డిసెం బర్ 24 : పట్టణంలోని జూని యర్ సివిల్ జడ్జి కోర్టు ఆవర ణలో ఈసేవా కేంద్రాన్ని జిల్లా జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనిధి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ..ఆన్‌లైన్‌లు కేసులు ఫైల్ చేయడం కేసులు వివరాలు తెలుసు కో వచ్చన్నారు. కార్యక్రమంలో బార్‌అ సోసి యేషన్ అధ్యక్షుడు రాజేందర్, సీనియర్ న్యాయవాదులు సత్తయ్య, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌శెట్టి, శ్రీ ధర్‌రావు, మస్తాన్, సుధా కర్, వెంకటేశ్వర్ రావు పోల్గొన్నారు.

అచ్చంనుటలో ఈసేవా ప్రారంభిస్తున్న జడ్జి శ్రీనిధి

ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

ప్రారంభంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య, ఎస్ఐ గోవర్ధన్, రిలయన్స్ ప్రతినిధులు

నాగర్‌క ర్నూల్ రూరల్, డిసెంబరు 24 : జిల్లా కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మూడురో జుల పాటు నిర్వ హించే క్రికెట్ పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎస్పీ బుర్రి శ్రీని వాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల మానసిక-శా రీక దృఢత్వం పెరు గుతుం దన్నారు. క్రీడలు నిర్వ హించిన రిలయన్స్ సంస్థ క్యాంపా ప్రతిని ధులను ఆయన అభి నందించారు. కార్యక్ర మంలో ఎన్ఎ కెడీ ఏజెన్సీ అధినేత నవీన్‌హౌ డేర్, రిలయన్స్ క్యాంపా ప్రతిని ధులు జేడీ నరేశ్, ప్రియద ర్శిని పాల్గొన్నారు. క్రికెట్ మ్యాచ్ నిర్వా హ కులు ఎండీ ఖాజా, పెద్దసతీశ్, సురేష్, హౌదేకర్ రాఘవ, భవాని ప్రసాద్, కామెం టేటర్ సచిన్, పెద్ద ఎత్తున క్రికెట్ అభిమా నులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది

పెంట్ల ఖల్లి, డిసెంబర్ 24 : వాహన దా రులు పోలీస్ నిబం ధనలను తప్పక పాటిం చాలని ఎస్సై రామ గౌడ్ అన్నారు. మంగ శవారం మండలకేంద్రం సమీపంలోని ప్రధాన రహదారిపై రాక పోకలను కొనసా గించే వాహనాలను పోలీస్‌శాఖ అధ్వ ర్యంలో తని ఖీలు నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ.. వాహన దారులు పోలీస్ నిబం ధనల ప్రకారం డ్రైవింగ్ లైసన్స్, వాహనాలకు సంబం ధిం చిన కాగితాలు తప్పనిస రిగా ఉండాలన్నారు. అదేవి ధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. మద్యంతాగి వాహనాలను నడి పిన వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చ రించారు. తనిఖీలో ఏఎస్సై వెంక టిరెడ్డి, పోలీస్‌సిబ్బంది రాజన్‌గౌడ్, శ్రీనివాసులు, విష్ణుమూర్తి, మహేశ్, రామ్మూర్తి, అరవింద్ తదితరులు ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

బియ్యాన్ని తరలించిన బోలేరో వాహనం

అచ్చం పేట రూరల్, డిసెంబర్ 24 : అక్రమంగా తరలిస్తున్న 24 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మండ లంలో చోటు చేసుకున్నది. పోలీసుల వివ రాల ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి 3గంటలకు పీడీఎస్ బియ్యం 24 క్వింటాళ్ల తన బొలేరో వాహనం టిఎస్0బియుఎల్ 7321 లో తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. సిద్దాపూర్ స్టేషన్ పరి ధిలో ని చుట్టుపక్కల గ్రామాల్లో రూ.12 కిలో ప్రజల దగ్గర కొని అధిక ధరకు కోళ్ల ఫారం వ్యాపారులకు విక్ర యించడానికి తీసుకు వెళ్తుండగా అదు పులోకి తీసుకున్నా మని డిప్యూటీ తాసీల్దార్ భీమ్లానాయక్ ఫిర్యాదు చేయడంతో డ్రైవర్ శ్రీనుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఏఎస్సై నర్సింహా రెడ్డి తెలిపారు.

ఆశ వర్కర్లకు ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి

- వేతనం రూ.18వేలు చెల్లించాలి
- ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

* నాగర్‌కర్నూల్‌కు చేరుకున్న బస్సుజాత

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 24 : ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిల బెట్టుకోవాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు వెంటనే అందించాలని ఆశ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో చేప ట్టిన ఆశ వర్కర్ల బస్సుజాతా మంగ ళవారం జిల్లా కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు పట్ట ణంలో బతుకమ్మలతో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదికలో రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యాని ఫెస్టోలో పెట్టిన రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎ స్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆశ వర్కర్లకు ఏఎ న్ఎంలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తు న్నటువంటి పారి తోషం అనేక సంవత్సరాలుగా పెద్దఎత్తున పోరా టాలు చేసిన ఫలితంగానే వేతనాలు పెంచడం జరి గిం దని, ఫిక్స్‌డ్ వేతనం వచ్చే ఫిబ్రవరి బడ్జెట్ సమా వేశంలో ప్రక టించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని పోరా టాలు, ఆందో ళనలు చేస్తుంటే ప్రభుత్వం మాత్రం పట్టించుకోకుండా బెదిరింపులకు పాల్ప డుతుందన్నారు. 2015లో 106 రోజుల పోరాటం నిర్వ హించామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు తక్కువ అంచనా వేసి వారి సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టులతో భయాం దోళనకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశ వర్కర్లకు ఇచ్చి నమాట నిలబెట్టు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బస్సుజాత బృందం నాయకులు సునీత, సాధన, గంగమణి, పద్మ, బాలమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, యూనియన్ జిల్లా గౌరవ అధ్య క్షులు పర్వతాలు, జిల్లాస హాయ కార్యదర్శి రామయ్య, ఉపా ధ్య క్షులు ఈశ్వర్, మల్లేశ్, కోశా ధికారి అశోక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, డీవై ఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్య క్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, వర్కింగ్‌ప్రెసిడెంట్ రజిత, జిల్లా ఉపా ధ్యక్షురాలు స్వప్న, శ్రీదేవి, శివలీల, కృష్ణవేణి, గౌరమ్మ, వరలక్ష్మి, జయమ్మ, మానస, శోభ, నర్మద, షమీమ్, అలివేల, లక్ష్మి, వెంక టమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

మాట్లాడుతున్న ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

ప్రభుత్వ న్యాయవాదిగా బాబుపీయర్స్ నియామకం

బాబుపీయర్స్

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 24 : సీనియర్ న్యా యవాది పెరికే బాబుపీయర్స్ ను జిల్లా కోర్టు ప్రభుత్వ న్యా యవాదిగా నియమిస్తూ రాష్ట్ర న్యాయశాఖ మంగళవారం ఉ త్తర్వులు జారీచేసింది. జిల్లా కేంద్రానికి చెందిన ఆయన గత 35ఏండ్ల నుంచి న్యాయవాదవృత్తిలో కొనసాగుతు న్నారు. గతంలో ప్రీలీగ ల్ ఎయిడ్ కౌన్సిల్‌గా, లోక్ అదా లత్ సభ్యులుగా, వరుసగా మూడు పర్యాయాలు న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడిగా సేవలందించారు. అవకాశం కల్పించేందుకు సహకరించిన ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, జిల్లాన్యాయవాదులకు ఈ సంద ర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవి ధం గా నాగ ర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చం పేట, కల్వకుర్తి బార్‌లోని సీని యర్స్, జూనియర్ న్యాయవాదులు బాబుపీయర్స్‌కు శుభా కాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేను బీఆర్ఎస్ నేతల పరామర్శ

కల్వకుర్తి, డిసెంబర్ 24 : పితృ వియోగా నికి గురైన నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని మంగ ళవా రం మున్సి పల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్‌రా వు, జిల్లా అధ్య క్షులు గువ్వల బాలరాజుతో మున్సిపల్ చై ర్మన్ ఎడ్మ సత్యం కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాజీమంత్రులతో జనార్దన్‌రెడ్డిని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, డిసెంబర్ 24 : గత కొన్ని రోజుల క్రితం మా జీఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తండ్రి జంగిరెడ్డి మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్ళిన మండల బీఆర్ఎస్ నాయకులు మంగళ వారం పరామర్శించారు. అనంతరం జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ శ్రీనివా స్ గౌడ్, మహేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కుర్మయ్య తదితరులు ఉన్నారు.

జంగిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కస్తూర్బా తనిఖీ

కల్వకుర్తి, డిసెంబర్ 24 : పట్ట ణంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాల/ కళాశాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమూ డ్షేక్ తనిఖీ చేశారు. వంటగదితో పాటు ఆహార నాణ్యతను పరిశీలించారు. కమిషనర్ వెంట పర్యావరణ అధికారి పాల్గొన్నారు.

వందశాతం సభ్యురాళ్లను నమోదు చేయాలి

ఉప్పునుంతల, డిసెంబర్ 24 : మండలంలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలను 100 శాతం సంఘాల్లో నమోదు చేస్తామని ఎంపీడీవో మోహన్‌లాల్ అన్నారు. మంగళవారం మండలంలోని సదగోడులో కలెక్టర్ సంతోష్ ఆదేశాల మేరకు ఓటర్‌లిస్ట్ ఆధారంగా 18ఏండ్ల పై బడి ఉన్న మహి ళందరిని లిస్ట్ అవుట్ చేసి వారిని సంఘంలో నమోదు చేసేందుకు సర్వే చేస్తామని తెలిపారు. కార్యక్ర మంలో ఏపీఎం సైదులు, పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, సీసీలు మల్లేశ్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

తాడూరు, డిసెంబరు 24 : మండల కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మహిళా సం ఘాల సభ్యులు ఆర్థికంగా పురోగతి చెంది అభివృద్ధి సాధిం చాలని ఎంపీడీవో బ్రహ్మాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమా ఖ్యలోఅన్ని గ్రామాల కు చెందిన మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలతో సమా వేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం శేఖర్, మహిళా సంఘాల సభ్యులు, వీవో ఏలు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన

కల్వకుర్తి రూరల్, డిసెంబర్24 : పట్ట ణంలోని ఎస్సీఆర్ పాఠశాలలోమంగ ళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యా ర్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా చక్కటి వేషధారణలతో తాము ఎంచుకున్న అంశాలను తోటి విద్యార్థులకు చక్కగా బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతు లను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఉపా ధ్యా యులు ఉన్నారు.

అక్రమవెంచర్లపై ఫిర్యాదు

గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేస్తున్న తాండ్ర గ్రామస్తులు

కల్వకుర్తి, డిసెంబర్ 24 : మండలం తాండ్ర గ్రామ సమీ పంలో కోదాడ- జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేస్తున్న అక్రమ వెంచర్లపై చర్యలు తీసు కోవాలని కోరుతూ మంగ ళవారం తాండ్ర గ్రామస్థులు గ్రామ కార్యదర్శి సాయి లీలకు ఫిర్యాదు చేశారు. పంచాయతీ, డీటీసీపీ అనుమతు లు లేకుండా వ్యవసాయ పొలాలను చదునుచేసి, రైతుల పేరునే ఎలక్ట్రిసిటీ కనెక్షన్‌లు తీసుకుని ప్లాట్లను విక్రయిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. రహ దారి పక్కన జెండాలను పాతడంతో వాహనాల రాక పోక లకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో జయ సిం హారెడ్డి పరు శాములు, పాల్గొన్నారు.

జనవరి ఒకటిన స్పర్శ దర్శనాల నిలుపుదల

శ్రీశైలం, డిసెంబర్ 24 : శ్రీశైల మహా క్షేత్రంలో జనవరి 1 నూతన సంవత్సర ఐచ్చిక సెలవు సందర్భంగా శ్రీ మల్లి కార్జున స్వామివారి స్పర్శ దర్శనాలు,సామూ హిక, గర్భా లయ అభిషేకాలను నిలు పుల చేయనున్నట్లు ఈవో శ్రీని వాసరావు తెలిపారు. జనవరి 1 క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో చేరుకునే అవకాశం ఉన్నందున అందరికి స్వామి వారి అలంకార దర్శనమే ఉంటుందన్నారు.

సోమశిలలో పర్యటించిన జెడ్పీ సీఈవో

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 24 : మండలంలోని మాచినేనిపల్లి, సోమ శిలో ఇండ్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రి యను జిల్లా పరిషత్ సీఈవో గోపాల్‌నాయక్ పరి శీం చారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఇండ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో మనోహర్ మండల కార్యదర్శులు హాజరయ్యారు.

ఓపెన్ టెన్త్‌కు దరఖాస్తులు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 24 : సార్వత్రిక విద్యలో ప్రవే శాలు పొంద దలుకి ఈనెల 30వ తేదీ వరకు దర ఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగ శవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదోవ తరగతి, ఇంటర్‌లో విద్యను అభ్యసించేందుకు అభ్యర్థులు సద్విని యోగం చేసు కోవాలన్నారు. వివరాలకు 9010210290 నెంబరుకు సంప్రదించాలన్నారు.

దవాఖానను పరిశుభ్రంగా ఉంచాలి

నాగర్‌క ర్నూల్ రూరల్, డిసెంబర్ 24 : ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రాలు పరిసరాల శుభ్రత పాటిస్తూ రోగు లకు మెరు గైన సేవలందించాలని ఉప జిల్లా వైద్యారోగ్యశా ఖాధికారి వెంకటదాస్ సూచించారు. మంగళవారం పెద్ద ముద్దునూర్ పీహె చీని తనిఖీచేశారు. అవుట్‌పేషెంట్ విభా గంలో వచ్చిన రోగుల రక్త నమూనాలను సేకరించి తెలం గాణ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పంపి మెరుగైన సేవలందిం చాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వాణి, ల్యాబ్ టెక్ని షియన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ న్యాయవాదిగా బాబుపీయర్స్ నియామకం

నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

- అటవీమేటం జారీ చేసిన మార్లపాడు, కేశ్యాతండా గిరిజనులు
- గ్రామసభకు హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యే

ఆర్‌అండ్‌ఆర్ పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్న నిర్వాసిత గిరిజనులు

అచ్చం పేట రూరల్, డిసెంబర్24 : 2017లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నక్కలగండి ప్రాజెక్టును ప్రారంభించి భూ నిర్వాసితులకు ఆర్‌అం డ్‌ఆర్ ప్యాకేజీలో పరి హారం అందించడంలో పూర్తిగా విఫలమైం దని తాము భూములు, ఇండ్లు సర్వస్వాన్ని కోల్పోయి ఉన్నామని తమకు మూడింతలుగా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజిని వర్తింపజేసి పరి హారంతో పాటు పునరావాసాన్ని కల్పించా లని మార్లపాడు, కేశ్యాతం డా గిరి జులు మాజీసర్పంచ్ భాస్కర్‌నాయక్, వెంకటేశ్, జగన్, రాములు ప్రభుత్వానికి అల్టి మేటం జారీచేశారు. మంగళవారం కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్య క్షతన మార్లపాడులో నిర్వాసితులకు పునరా వాసం కల్పించేందుకు గ్రామసభను ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు పూర్తై పర్యాటక కేంద్రంగా మార్చితే స్థానికంగా నిర్వాసిత గిరి జులకు ఉపాధి కల్పించాలన్నారు. చేపలుప ట్టేందుకు హక్కులు కల్పించాలన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికి ప్యాకేజి పూర్తిస్థాయిలో అందించాలన్నారు. కట్‌ఆఫ్‌డేట్‌ను నిర్ణయిం చి ఖాళీస్థలాలకు గజం రూ.3200 పరిహారం అందించాలన్నారు. ప్రాజెక్టు మూలంగా గత 18 ఏండ్లనుంచి ప్రభుత్వ పథకాలు ఉపా ధిహామీ పనులతో పాటు 2014 తర్వాత రైతుబంధు, రైతుబీమా, రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ లాంటివి కోల్పోయామని గిరి జులు వెంకటేశ్, జగన్, లక్ష్మణ్ దశరథం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలె క్టర్ సంతోష్ మాట్లాడుతూ.. ఎంపిక చేసిన ప్రభుత్వ స్థలంలో మౌలిక వసతులతో ఆదర్శవంతమైన ఆర్‌అండ్ ఆర్ కాలనీని నిర్మిస్తామన్నారు. రోడ్లు, అండర్‌డ్రైనేజీ, గ్రామ స్థాయిలో ప్రభు త్వ కార్యాలయాలు, పాఠశాల, అంగన్ వాడీ, గుడి నిర్మాణాలతో పాటు అన్ని వసతుల కల్పనకు జిల్లాయంత్రాగం, ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి డిమాండ్ల సాధనకు కృషి చేస్తామన్నారు. ప్యాకేజిలో మండ లంలోని హాజిపూర్, మన్నెవా రిపల్లి గ్రామాల్లో నిర్వా సితు లకు పునరావాసాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. నిర్వా సితులకు రాజకీయాలకతీ తంగా పునరావాసం వారు కోరుకున్న చోట్ల కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.గ్రామసభ అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐలు రవీందర్, శంకర్‌నాయక్ ల ఆధ్వర్యంలో వందలాదిమంది పోలీసు పహారాలో కొన సా గింది. గతంలో నిర్వాసితులతో పునరావాసం కల్పిం చేందుకు గ్రామసభలు నిర్వహిం చా గిరి జులకు ఏకాభి ప్రాయం కుదరక సభలు విఫల మైనవి. మంగళవారం తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకులంగా స్పంది స్తేనే పరి హారం, పునరావసానికి ఒప్పుకుంటామని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, తాసీల్దార్ చంద్ర శేఖర్, వివి ధశాఖల అధికారులు, పార్టీల నాయకులు రాహుల్‌రెడ్డి, రామనాథం, గోపాల్ డ్డి, నర్సయ్యయాదవ్, ముంపు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించాలి

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చం పేట, డిసెంబర్ 24 : నియో జకవర్గాన్ని సస్యశ్యా మలం చేసేందుకు రైతులు సహకరించాలని, రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరి హారం అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాల యంలో అనంతవరం గ్రామరైతులు, ప్రజలు, నాయకు లతో సమావేశం నిర్వహించారు. ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియో జకవర్గం అభివృద్ధి కోసం రైతుల సంక్షేమానికి ఉమా మహేశ్వరం రిజర్వాయర్ నిర్మాణం చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకుం టామని అన్నారు. బాధిత రైతు కుటుం బాల్లో అర్హులైన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎత్తి పోతల పథ కానికి రైతులు, ప్రజలు సహకరిస్తేనే ప్రాజెక్టు నిర్మాణం జరు గుతుందని తెలిపారు. భూములు నష్ట పోతున్న రైతులకు ప్రభుత్వపరంగా ఆదుకుం టామని ఎవరు అధైర్యప డొద్దని సూచించారు. కార్యక్రమంలో బల్మూర్ మండల పార్టీ అధ్య క్షుడు వెంక టిరెడ్డి, నర్సిం హారావు, డీఈ చందు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 24 : మండలంలోని పెద్దకార్పా ముల గ్రామంలో జెడ్పీ పాఠశాలలో 2007-08 పదో తర గతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వవిద్యార్థి ఇటీవల మరణిం చడంతో ఆ కుటుంబానికి రూ.35వేలు అంద జేశారు.

కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నహీం, రాము, ఆరిఫ్, లింగస్వామి, వినోద్, మల్లేశ్, భాస్కర్‌గౌడ్, శివ, గౌస్ పాషా ఉన్నారు.

పెద్దకార్పాములలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య..

వెల్దండ, డిసెంబర్ 24 : ఉరేసు కొని వ్యక్తి బలవ ర్మ ణానికి పాల్పడ్డ ఘటన మండలంలోని రాచూర్ తం డాలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచూర్‌తండాకు చెందిన మూడ వత్ రవి(40) వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తు న్నాడు. మంగళవారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద ఉన్న షెడ్డులో ఉరేసు కొని ఆత్మహత్య చేసుకు న్నాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలున్నారు. ఆత్మ హత్యకు గల కారణాలు తెలియరాలేదు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా .. య